ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 27 | మే | 2025 | పేజీలు: 5




## ప్రజల్లో బద్నాం చేస్తున్న

# అటవీ అధికారులపై చర్యలు

### విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ మే 26 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ నియోజకవర్గ షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాల కోసం, అభివృద్ధికి, పోడు భూముల సాగును అడ్డుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్న అటవీ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కవ్వాల్ టైగర్ జోన్ ఉన్న నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కోసం ప్రభుత్వం తగు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూముల సాగును అడ్డుకోవడంతో పాటుగా వారిని కేటీఆర్ ఎఫ్డీపీటీ శాంతరాం, ఉట్నూర్ ఎఫ్డీఓ రేవంత్ చంద్ర, సిబ్బందితో కలసి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా అడవిని నమ్ముకొని జీవనం సాగించే గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములు, గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూములలో మొక్కల నాటేందుకు బలవంతంగా భూములను లాక్కొని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల హైదరాబాద్ లో జిల్లా ఇన్ చార్జీ మంత్రి సీతక్క, అటవీ శాఖ మంత్రి సురేఖ, పీసీసీఎఫ్, ఎమ్మెల్యేలు, ఫారెస్ట్ ఆఫీసర్లు సమావేశంలో అభివృద్ధి, పోడు భూముల సాగుపై సహకరించాలని, ఇతర సమస్యలపై వివరించినప్పటికీ, సదరు అధికారులు విని విననట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో లేని అడ్డంకులు ఇప్పుడు ఎలా వచ్చాయో అధికారులకు తెలియదానని, చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు ప్రభుత్వ పనులు అడ్డుకోవడమే కాకుండా, ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారని వీరిపై వెంటనే లీగల్ యాక్షన్ తీసుకొని, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు ప్రవర్తన మార్చుకోవాలని, ఆదివాసీలపై, గిరిజనేతరులపై దౌర్జన్యాలకు పాల్పడితే, తిరుగుబాటు చేస్తే మాది బాధ్యత కాదన్నారు. నియోజకవర్గ పరిధిలో కవ్వాల్ టైగర్ జోన్ లో ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్ లను ఎత్తివేసి, ఆదివారం అడవి పంది దాడిలో మృతి చెందిన కొడప లక్ష్మణ్ కు నైతిక బాధ్యత వహిస్తూ కుటుంబాన్ని ఫారెస్ట్ అధికారులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు ఖయ్యూం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, మాజీ సర్పంచ్ లు మర్సుకోల తిరుపతి, జగదీశ్ జాదవ్, నాయకులు ఎక్బాల్, అజిమొద్దీన్ ఉన్నారు.

# నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం

**ఇచ్చోడ మండలంలో నలుగు రిపై కేసు నమోదు, ముగ్గురి అరెస్ట్**
**27 నకిలీ విత్తన ప్యాకెట్లు స్వాధీనం**
**అమాయక ప్రజలు రైతులే టా ర్గెట్ గా విత్తనాలు అమ్ముతు న్న వ్యాపారులు**
**జిల్లా ఎస్పీ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఆపరేషన్**
**నకిలీ విత్తనాలపై ఎలాంటి స మాచారం ఉన్న సిసిఎస్ ఇన్స్ పెక్టర్ 8712659965కు సమా చారం అందించాలి**
**ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్**



ఆదిలాబాద్ బ్యూరో మే 26, (ప్రజా జ్యోతి) అమాయక రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారాలు నకిలీ విత్తనాలు పంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇకనుండి నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని ఉట్ నూరు ఏఎస్పీ

..మిగతా 2లో



# ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్**
**రూ 28,140/- నగదు, ఐదు మొబైల్ ఫోన్స్ స్వాధీనం**
**ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

ఆదిలాబాద్ బ్యూరో మే 26, (ప్రజా జ్యోతి) జిల్లాలో అసాంఘిక కార్యకలా పాలను పూర్తిగా రూపుమాపాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం రూరల్ సీఐ సిసిఎ స్ బృందం కలిసి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్లూరి గ్రామం శివారులో పేకా ట ఆడుతున్నారనే విశ్వస నీ య సమాచారం మేరకు దాడి చేశారు. సంఘటన స్థలంలో ఏడుగురు పేకాట రాయుళ్లు ప ట్టుబడ్డారని, వారి వద్ద నుండి ఐదు మొబైల్ ఫోన్స్ రూ 28,1 40/- నగదును స్వాధీనం చేసు కుని ఆదిలాబాద్ రూరల్ పోలీ స్ స్టేషన్ లో కేసు నమోదు చే యడం జరిగిందని, రూరల్ సీఐ కే ఫణిధర్ తెలిపారు. ప ట్టుబడ్డ నిందితులు ఉ. నాగే శ్, జె. శ్రీను, ఎన్. రాకేష్, జె.ర వితేజ, ఎస్.కే. రిజ్వాన్, ఎస్. ప్ర శాంత్, టి. రవీందర్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తర లించినట్లు పోలీసులు తెలి పారు.ఈ ఆపరేషన్ లో రూరల్ పోలీస్ సిబ్బంది, సిసిఎస్ సి బ్బంది పాల్గొన్నారు.



# జొన్నలు కొనుగోలు చేసిన డబ్బులు విడుదల చేయాలి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో (మే) ప్రజా జ్యోతి) రైతులకు సంబంధించిన జొన్న ల డబ్బులు త్వరిత గతిన రా ష్ట్ర ప్రభుత్వం విడుదల చేయా లని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు.వాన కాలం పంట ల పెట్టుబడి సా యం కింద రైతు భరోసా నిధు లు సైతం వెంటనే విడుదల చే యాలని కోరారు. సోమవారం హైదరాబాద్ లో ని రాష్ట్ర వ్యవసాయ శాఖ వర్యులు తుమ్మ ల నాగేశ్వరరావు ని కలిసి విన తి పత్రం అందజేశారు. అదిలా బాద్ ఎంపీ గోడం గణేష్.

# ఈ నెల 31లోపు పీఎం జేజేబి వై, పిఎంఎస్ బివై ఇన్సూరెన్స్ పథకాలను మహిళాసంఘాలు రెన్యువల్ చేసుకోవాలి

### సంఘంలో చేరని మహిళా సం ఘాలకు ఈ నెలలో ఈ ఇన్సూ రెన్స్ పథకాలను చేరడానికి మంచి అవకాశం.

### ప్రతి ఒక్క మహిళ పీఎం జేజిబి వై ఫిమేల్ పథకాల్లో చేరి జీవి తానికి ఆర్థిక భద్రత కల్పించు కోవాలి

### అదిలాబాద్ అడిషనల్ డిఆర్డి ఏ ఏపిడి జి గోవిందరావు



**ఆదిలాబాద్ బ్యూరో మే 26, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాలలోని పేద, నిరుపేద మహిళలు, స్వయం సహాయక సంఘాలలో మహి ళలందరూ పీఎం జె జె బి వై, పీ. ఎం ఎస్ బి బై ఇన్సూరెన్స్ పథకాలలో మహిళలంద రికి ఈ నెలలో ఇన్సూరెన్స్ పథకా లు రెన్యువల్ అవుతాయని ఎ పిటి గోవిందరావు అన్నారు. పథకంలో ఉన్న సభ్యులకు ఈ పథకం రెన్యువల్ కావాలంటే వారి యొక్క వ్యక్తిగత అకౌంట్లో కనీసం వెయ్యి రూపాయలు ని ల్వ ఉంటేనే పై రెండు పథ కా లలో వారి స్కీం రెన్యువల్ అ వుతుందని, లేకపోతే స్కీం రె న్యువల్ కాదని స్కీం రెన్యువల్ కాకపోతే పొరపాటున సంఘం లో ఉన్న సభ్యులు ఎవరైనా సహజ మరణం గానీ ప్రమాద వశాత్తు మరణం గానీ సంభవి స్తే వారి మీద ఆధారపడ్డ కు టుంబ సభ్యులకు నామినేకి ఎటువంటి ఇన్సూరెన్స్ స్కీం పై వచ్చి లబ్ధి చేకూరదని అన్నా రు. కేంద్ర ప్రభుత్వం 2015 సం వత్సరంలో గ్రామీణ ప్రాంతాల లోని పేద నిరుపేదలను దృష్టి లో పెట్టుకొని పీఎం జె జె బి వై పి ఎం ఎస్ బి వై ఇన్సూరెన్స్ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. పి ఎం జె జె బి వై ఇన్సూరెన్స్ పథకంలో చేరడా నికి కనీస వయసు 18 సంవ త్సరాల నుంచి 50 సంవత్స రాల లోపు ఉన్న వాళ్లు ఈ స్కీం లో చేరడానికి అర్హులని, ఈ స్కీం ఏడాది ప్రీమియం కేవ లం 436 రూపాయలు మాత్ర మే పీఎం ఎస్ బి వై స్కీం లో చేరడానికి ఏడాది ప్రీమియం కేవలం 20 రూపాయలు మా త్రమే. ఈ పథకంలో 18 నుంచి 70 సంవత్సరాలు లోపు ఉన్న ఎవరైనా ఈ స్కీం లో చేరడాని కి అర్హులని, పై స్కీమ్ లో చేరా లంటే ప్రతి వ్యక్తికి బ్యాంక్ అ కౌంట్ కలిగి ఉండాలని, బ్యాంక్ అకౌంట్ కలిగిన బ్యాంకులోని పై రెండు ఇన్సూరెన్స్ పథకాలు వ్యక్తులు ఇన్సూరెన్స్ చేసుకో వడానికి అర్హత ఉంటుందని అన్నారు. ఈ పై స్కీములు నమోదైన మహిళా సంఘ సభ్యులకు ఇతరులకు ఈ ఇన్సూరెన్స్ కింగ్ పథకం జూన్ 1 నుంచి వచ్చే సంవత్సరం మే 31 వరకు అమల్లోనికి ఉంటుందని. ఈ సంవత్సరం లోపు పై రెండు ఇన్సూరెన్స్ పథకంలో చేరిన సభ్యురాలకు ఏమైనా ప్రమాదముషాతో చనిపోయిన లేకపోతే సహజ మరణం పొందిన వారి కుటుంబ సభ్యులకు నామినేకి రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు. ఇప్పటివరకు ఈ పై రెండు స్కీమ్ లో చేరని సంఘ సభ్యులకు ఈ నెలలో చేరితే వారికి కూడా వచ్చే సంవత్సరం వరకు ఈ బీమా పథకాలు వర్తిస్తాయని అన్నారు. సంఘంలో ఉన్న ప్రతి ఒక్క మహిళ వారి కుటుంబంలో అర్హత ఉన్న సభ్యులను కూడా ఈ పథకాలలో చేరిస్తే తక్కువ ప్రీమియంతో ఇన్సూరెన్స్ లో కవర్ అవుతారని అన్నారు.. ఈ పథకంలో ఉన్న ప్రతి ఒక్క మహిళ ఈ నెలలో కావాలంటే ఖచ్చితంగా వారి యొక్క వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ కథలు కనీసం వెయ్యి రూపాయలు నిలువ ఉంచుకోవాలని అప్పుడే వారికి పై రెండు స్కీములు అమలుఅవుతాయని లేకపోతే ఖాతాలో డబ్బులు నిలువ లేకపోతే . వారికి ఇన్సూరెన్స్ కి రెన్యువల్ కాదని అన్నారు. కాబట్టి సీసీలు వివో ఏలు స్వయం సహాక సంఘాలకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పిఎం జేజేబి ఎం ఎస్ బి వై ఇన్సూరెన్స్ పథకాలపై పూర్తిస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని ఈ నెల 31 తో రెన్యువల్ ముగుస్తుందని ఇప్పటికీ వారి యొక్క ఖాతాలో డబ్బులు లేకపోతే ఈనెల 30 లోపు వారి వ్యక్తిగత ఖాతాలో డబ్బులు నిల్వ ఉంచేలా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటివరకు ఇన్సూరెన్స్ పథకంలో చేరిన మహిళలకు కూడా ఈ 30 లోపు చేర్పించి వారికి కూడా ఆర్థిక భద్రత కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామంలో మైక్ ద్వారా టామ్ టామ్ చేయించి ఈ నెల 30 లోపు రెన్యువల్ తో పాటు కొత్తగా సంఘంలో ఉన్న మహిళా సంఘాల కూడా ఈ ఎస్ఎంఎస్ పథకంలో చేరే విధంగా సీసీలు వివో ఏలు కృషి చేయాలని కోరారు.



## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే26 ,( ప్రజాజ్యోతి ).** జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. రైతు రుణమాఫీ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, వైద్యం, విద్య తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారం వచ్చిన ప్రతి దరఖాస్తుపై వివరాలు రిమార్కుల విభాగంలో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని, వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజినల్ వ్యాధులపై వైద్య శాఖ ప్రజలకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

### ప్రజావాణి కి 123 దరఖాస్తులు..

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 26, (ప్రజా జ్యోతి)** ప్రతి సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి ద్వారా నే అధికంగా సమస్యలు పరి ష్కారం అవుతున్నాయని, అధికారులు ప్రజా వాణి దర ఖాస్తులను పెండింగ్ లో ఉంచ కుండా సమస్యలను పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ప్రతీ సోమ వారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరేట్ సమావే శ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదు లలో వివిధ మండలాల నుండి వచ్చిన దర ఖాస్తుదారుల నుండి దరఖాస్తు లను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్డీఓ వినోద్ కుమార్ లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరిం చి సంబంధిత అధికా రులకు తక్షణమే పరిష్కరించాలని, దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలిం చాలని తెలిపారు. ప్రజావాణి లో 123 దరఖాస్తులు వచ్చా యని, విద్యా, వైద్యం, వ్య వసాయం, విద్యుత్, పెన్షన్, డి డబ్లు ఓ, తదితర శాఖలకు సం బంధించిన దరఖాస్తులు వచ్చా యని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖలకు సంబంధించి న జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.



## మావల మండల ఆటో డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)లో చేరిక

**మావల మే 26, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో %డ% మోటార్స్ వర్కర్స్ యూనియ న్ టియుసిఐ జిల్లా అధ్యక్షులు జే దళిత్ ఆధ్వర్యంలో సోమ వారం ఆదిలాబాద్ బస్టాండ్ ముందర మావల ఆటో స్టాండ్ లో టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్ వారిని యూనియన్ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. అనంత రం వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై ఎల్లప్పు డూ పోరాటాలు నిర్వహిస్తు న్నారని వాళ్లు గమనించి యూ నియన్ లో చేరారు. చేరిన అనంతరం మావల నుండి అదిలాబాద్ బస్టాండ్ వరకు 20 రూపాయలు ప్రతి మనిషికి చార్జిను తీసుకోవాలని, అడ్డా యూనియన్ అధ్యక్షులు కన కయ్య తీర్మానించారు. ఇందు లో చేరినవారు ఎస్.కె ఇర్ఫాన్, కనకయ్య, రాజేందర్, షరీఫ్, సాయి, గంగాధర్, చిన్న,నరేష్, కిట్టు, తదితరులు 40 మంది ఆటో కార్మికులు చేరినట్లు తె లంగాణ ప్రోగ్రెసివ్ ఆటో %డ% మో టార్ వర్కర్స్ యూనియన్ ఆ దిలాబాద్ జిల్లా అధ్యక్షులు జె.దళిత్ తెలిపారు.



## పోడు భూములసాగు రైతులకు ఫారెస్ట్ అధికారుల నుండి రక్షణ కల్పించాలి

### కోరిన ఇటిక్యాల రైతులు

### మంత్రి కొండ సురేఖతో మాట్లాడతానన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ మే 26 (ప్రజా జ్యోతి ) పెంబి మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రజలు సాగు చేస్తున్న పోడు భూములను ఫారెస్ట్ అధికారులు లాక్కొనీ పొట్టకొట్ట కొడుతున్నారని ఇటిక్యాల గ్రామ రైతులు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని కలసి తమ బాధలను చెప్పుకున్నారు.ఫారెస్ట్ అధికారులు నుండి తమకు రక్షణ కల్పించాలని కోరారు.గిరిజనులతో పాటు దశాబ్దాలు సాగు చేస్తున్న భూములకు ఎన్నడూ లేని విధంగా ఆంక్షలు విధించారన్నారు.తమ గ్రామ రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కలసి వినతి పత్రం అందజేసీ కోరారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ...సమస్యలను అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.

# నేటి నుండి 27 వరకు శాఖల వారీగా యోగ కార్యక్రమాలు





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 26, (ప్రజా జ్యోతి)** 11 వ అంతర్జాతీయ యోగా దే ను పురస్కరించుకొని ఈ నెల 27 వ తేది నుండి జూన్ 21 వరకు ఆయా శాఖల ద్వా రా యోగా కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. అంతర్జా తీయ 11 వ యోగా డే జూన్ 21 సందర్భంగా జిల్లాలో రేపటి నుండి మే 27 నుండి జూన్ 21 వరకు ఆయా శాఖలకు సంబం ధించి వివిధ రకాల యోగా కా ర్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమ వారం ఆయుష్ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఈ కార్యక్ర మాల పై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఈ కా ర్యక్రమాలు ప్రతీ రోజూ ఉద యం 7.00 గంటల నుండి ఉద యం 8.00 గంటల వరకు మే 27 వ తేదీ నుండి జూన్ 21 వ తేది వరకు నిర్వహించే కార్యక్రమాలలో ఆయా శాఖల కు సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొనాలని తెలి పారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, %తీఎశీ% వినోద్ కుమార్, డాక్టర్ ఫరీద బేగం, డాక్టర్ పి . శ్రీకాంత్ డిప్యూటి నోడల్ అధికారి, డాక్టర్ ప్రితల్ రాథోడ్ కన్వీనర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అసైన్డ్ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలి

### ఎమ్మార్వో వినతి పత్రం సమర్పించిన

### సిపిఐ జిల్లా సహకార దర్శి ఎల్ఆర్ ఉపాలి,విలాస్

**ఖానాపూర్ మే 26 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ శివారులో గల ప్రభుత్వ అసైన్డ్ భూమి సర్వేనెంబర్ 2 67/7 సర్వేనెంబర్ 267/8 గలవి లోక జనార్ధన్ రెడ్డి మనోహర్లా పేరా 3 ఎకరాల 15 గుంటలు భూమిని అమంద శ్రీనివాస్ వెంకటేష్ అనే వ్యక్తులు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ ఎమ్మార్వో సుజాతకు వినతిపత్రం సమర్పించి చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా సహకార దర్శి ఎల్ఆర్ ఉపాలి జిల్లా నాయకులు విలాస్ బుక్య రమేష్ కోరారు ఆక్రమించు కొన్న దాంట్లో ఒకరు నేరుగా ఇల్లే కట్టుకున్నారని వివరించారు చట్టరీత్యాచర్యలు తీసుకొనట్లయితే సిపిఐ పార్టీ పరంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు



## పంటలకు చెరువుల ఉపయోగం

### మరమత్తులకుపూజాజి

### ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్

**ఖానాపూర్ మే 26(ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం బిర్సాయిపేట గ్రామంలో 18 లక్షలు, దంతనపల్లి గ్రామంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న చెరువుల మరమత్తుల పనులకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు సాగు నీరు అందించేందుకు చెరువులు ఎంతో గానో ఉపయోగపడతాయని అన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రైతు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

### ప్రతి రైతుకు రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 26మే** బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామంలో రైతు వేదికలో రైతు గుర్తింపు కార్డుల ప్రక్రియ భాగంగ. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకంలో భాగంగా అగ్రి స్టాక్ పేరుతో దేశవ్యాప్తంగా ఉన్న రైతులందరికీ రైతు గుర్తింపు కార్డులను ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టిందని పిప్రి వ్యవసాయ విస్తరణ అధికారి క్రిష్ణపాల్ సింగ్ చౌహాన్ తెలిపారు. సోమవారం రైతు వేదికలో గిర్నూర్,కాండ్లి, కనకదుర్గ,మోహద,పిప్రి, వర్తమన్నూర్ గ్రామ రైతులతో సమావేశమై రైతు గుర్తింపు కార్డుల జారీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రెవెన్యూ పట్టా పాస్ బుక్కులు ఉన్న రైతులందరూ తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. దీనికొరకు ఆధార్ నంబర్ కు మొబైల్ నంబరు లింకు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా రైతులందరి వివరాలను డిజిటలైజేషన్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల భవిష్యత్తులో రైతులకు కేంద్రప్రభుత్వ పథకాలు అందించడం సులువుగా మారనుందని ఏఈఓ తెలిపారు. ఈ కార్డులో రైతుకు సంబంధించిన భూమి వివరాలు, నేల రకం, సాగు చేస్తున్న పంటల వివరాలు, ఆధార్ కార్డు లింక్, బ్యాంక్ అకౌంట్ లింక్ చేయడం ద్వారా ఈ ఒకే ఒక్క కార్డులో రైతుకు సంబంధించిన పూర్తి వివరాలు నిక్షిప్తం కానున్నాయి. పీఎం కిసాన్, సాయిల్ హెల్త్ కార్డు, సిసిఐ మరియు యఫ్.సి.ఐ వంటి ఎంఎస్పి కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవడం మొదలగు కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి కానుంది. కావున రైతులందరూ తప్పనిసరిగా ఈ రైతు గుర్తింపు కార్డు కొరకు విధిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



## బుద్ధుని విగ్రహాన్ని పున: ప్రతిష్టించాలి

### ప్రభుత్వం బాధ్యత తీసుకొని పునర్నిర్మానం చేయాలి

### దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

### దళిత బహుజన నాయకుడు భీంరావ్ పాటిల్

బోథ్, మే 26 (ప్రజా జ్యోతి) సోనాల మండల కేంద్రంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కు దళిత బహుజన నాయకులు బుద్ధుని విగ్రహాన్ని ప్రభుత్వమే పునర్నిర్మాణం చేపట్టాలని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన నాయకుడు భీంరావ్ పాటిల్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని రాళ్ల బోరిగామ గ్రామంలో ఈనెల 12వ తేదీన బుద్ధుని జయంతి సందర్భంగా ఏర్పాటు చేసుకున్న బుద్ధ విగ్రహాన్ని ఇరు వర్గాల ఘర్షణ వల్ల తొలగించిన బుద్ధుని విగ్రహం ప్రభుత్వం వెంటనే పునర్నిర్మాణం చేయాలని దళితులపై దాడి చేసిన వారిని అట్రాసిటీ కేసు వేసి జైలుకు పంపాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు మునేశ్వర్ సోమన్న, అమృత్ రావ్ పాటిల్, చిలుముల పంచాక్షరి , డి. చంద్రశేఖర్, పాముల అనిల్, కొప్పెర్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.